కలెక్టర్, ఎస్పీలను కలిసిన మాజీ ఎమ్మెల్యే ఆనంద్

వికారాబాద్, జూలై 11 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్పీ నారాయణరెడ్డిని కలిశారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోపాల్, అనంత్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండు, మండల మైనార్టీ అధ్యక్షుడు గయాజ్, తదితర నాయకులు ఉన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

పరిగి, జూలై 11: సిద్దిపేట న్యాయవాది ఎం.రవికుమార్‌పై ఏఎస్ఐ చేయి చేసుకోవడాన్ని నిరసిస్తూ గురువారం పరిగి కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించారు. సిద్దిపేట కోర్టుకు చెందిన న్యాయవాది రవికుమార్ సిద్దిపేట పోలీస్‌స్టేషన్‌లో షూరిటీలు పార్నిస్ చేయబోతే అక్కడ ఉన్న ఏఎస్ఐ, న్యాయవాదిని ఐదు గంటలపాటు పోలీస్‌స్టేషన్‌లో కూర్చోబెట్టారని, ఎందుకు కూర్చోబెట్టారని ప్రశ్నిస్తే న్యాయవాదిపై ఏఎస్ఐ చేయి చేసుకున్నారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం.భక్తకుమార్ పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఏఎస్ఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నరేందర్‌యాదవ్, రాము, రాంచంద్రయ్య, గౌస్, కృష్ణారెడ్డి, ఖైసర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గుర్తుంచుకునేలా బోధన చేయాలి

పరిగి, జూలై 11 : చక్కటి విద్యాబోధనతో విద్యార్థులు అనునిత్యం గుర్తుంచుకునేలా పని చేయాలని పరిగి మండల విద్యాధికారి హరిశ్చంద్ర ఉపాధ్యాయులకు సూచించారు. పరిగి మండలం రుక్కుంపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, బి.ఎం.రఘువీర్‌లను గురువారం ఎంతోవో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు విద్య పునాది వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో రూప్‌ఖాన్‌పేట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య, కాంప్లెక్స్ సెక్రటరీ రామాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జంగయ్య, ఉపాధ్యాయులు పి.నరేందర్‌రెడ్డి, సీఆర్‌పీ నివాస్, ఎంఆర్‌సీ సిబ్బంది మోహన్, శ్రీశైలం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ ఎస్.అనిత, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవసమాజ నిర్మాణం ఉపాధ్యాయులతోనే సాధ్యం



పెద్దేముల్, జూలై 11: నవ సమాజ నిర్మాణం ఉపాధ్యాయులతోనే సాధ్యమని పెద్దే ముల్ పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు, తట్టేపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజశేఖర్, నాగులపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని తట్టేపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన నాగమణి, నజియా బేగం, నాగులపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఎండీ.వజీర్, భారతి, ఇతర పాఠశాలల నుంచి నాగులపల్లి పాఠశాలకు వచ్చిన బందెప్ప, మొయిజ్, వెంకట్‌రెడ్డిలను సన్మానించారు.

గురువుల సేవలు వెలకట్టలేనివి..

బషీరాబాద్, జూలై 11 : సమాజంలో గురువులదే అగ్రస్థానమని, వారి సేవలు వెలకట్టలేనిదని మాజీ సర్పంచ్ శిరీష అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది వారేనని పేర్కొన్నారు. మండల పరిధిలోని రెడ్డిఘణపూర్ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఈశ్వర్, యశోదాబాయి, సరిత, అనసూయ, బాలమణిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షుడు నరేందర్, రామకృష్ణగౌడ్, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు, చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

కొందరికి స్వాగతం..మరికొందరికి వీడ్కోలు..

బొంరాస్‌పేట, జూలై 11: ఇటీవల జరిగిన బదిలీలు, ప్రమోషన్లలో బొంరాస్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ప్రభాకర్‌రావు, మల్లికార్జున్, రాధిక, అభయ్‌కుమార్, స్వారూప, సరస్వతి, భారతిలకు అదేవిధంగా ఇతర పాఠశాలల నుంచి బాకారం మల్లయ్య, చంద్రశేఖర్, అనిల్‌కుమార్, మాధవరెడ్డి, రమేశ్, ఇజాజ్‌లను గురువారం పాఠశాల ఆవరణలో జీహెచ్ఎం హరిలాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానం చేశారు.

కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

పరిగి, జూలై 11: భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య కోరారు. ఈ మేరకు గురువారం ఆయన పరిగి తహసీల్దార్ ఆనంద్‌రావుకు మెమోరాండం అందజే శారు. భవన నిర్మాణ కార్మికులకు అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్లు లేని చోట ఇంటి నిర్మాణం కోసం స్థలం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బోధనేతర సిబ్బందికి వైద్యపరీక్షలు
- విద్యార్థులకు అంటువ్యాధులు సోకకుండా ఉండేందుకే..

కొడంగల్: బోధనేతర సిబ్బందికి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పెద్దేముల్: మారేపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో..

యాలాల: హాస్టల్ సిబ్బందికి ...

పెద్దేముల్ జూలై 11: పాఠశాలల్లో పనిచేసే నాన్‌టీచింగ్, కుకింగ్, క్లీనింగ్ సిబ్బంది ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడంతోపాటు ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలను పాటించాలని పెద్దేముల్ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా వైద్యాధికారి పాల్వన్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మారేపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, మంబాపూర్ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, కుకింగ్, క్లీనింగ్ సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం పాఠశాలల్లో వంటలను చేసే సమయాల్లో హెడ్ క్యాప్, మాస్క్, ఆప్రాన్, వడ్డించే సమయాల్లో చేతులకు గ్లౌజులు ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య ,పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

కొడంగల్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎంఅండ్‌హెచ్‌వో సహకారంతో పట్టణంలోని కేజీబీవీ, ఎంజేపీ పాఠశాలలో బోధనేతర సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అంగడిరైచూరు పీహెచ్‌సీ మెడికల్ అధికారి వైద్యప్రియ తెలిపారు. గురువారం పట్టణంలోని కేజీబీవీతో పాటు ఎంజేపీ పాఠశాలలో బోధనేతర సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలను సేకరించి నట్లు తెలిపారు. పాఠశాల సిబ్బంది మూలంగా విద్యార్థులకు అంటువ్యాధులు సోకకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. రక్తన మూనాలను టీహబ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.అమృతతో పాటు సిబ్బంది సుశీల, మహేశ్, చంద్రకళ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: బొంరాస్‌పేట మండలంలోని బొట్లవానితండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, దుద్యాల మండలంలోని చెట్టుపల్లితండా కేజీబీవీ, చిల్‌ముల్ మైలారంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలోని బోధనేత సిబ్బందికి గురువారం వైద్యాధికారులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వారి నుంచి రక్త నమూనాలు సేకరించి టీహబ్‌కు పంపించారు. అనంతరం వసతి గృహాలలోని వంట గదులను తనిఖీ చేసి కూరగాయలు, వండిన ఆహారాన్ని మండల వైద్యాధికారి హేమంత్‌కుమార్, సీహెచ్‌వో శివరాజ్, సూపర్‌వైజర్ మణిమాల పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు వడ్డించే భోజనం నాణ్యమైనదిగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్

మర్పల్లి: పట్లూరులో ..

ధారూరు మండల కేంద్రంలో.

చేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో రాధిక పాల్గొన్నారు.

యాలాల: మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని మండల వైద్యాధికారి డా.అనూష అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సామాజిక ఆరోగ్య అధికారి చంద్రశేఖర్‌తో కలిసి హాస్టల్ సిబ్బందికి రక్త నమూనాలను సేకరించి వైద్య పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు వంట వండే సమయంలో మనం శుభ్రంగా ఉండడం ఎంతో ముఖ్యమన్నారు. మన అనారోగ్యాలను దాచి విద్యార్థుల బంగారు భవిష్యత్తును చీకటిమయం చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నవాబుపేట: విద్యార్థుల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సూచనల మేరకు మండల పరిధిలో ఉన్న నాలుగో తరగతి సిబ్బందికి మండల వైద్య అధికారి డాక్టర్ రోహిత్ మిరియాల వైద్య పరీక్షలు నిర్వహించారు అనంతరం మోడల్ స్కూల్ హాస్టల్, కేజీబీవీ హాస్టల్, ఎస్సీ, బీసీ హాస్టలల్లో పనిచేసే వంట సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు.

మర్పల్లి: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్లూర్ పీహెచ్‌సీ డాక్టర్ నేహ అన్నారు. మండలంలోని సిరిపురం, పట్లూర్, మర్పల్లి హాస్టళ్లలోని నాన్‌టీచింగ్ సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్య కమంలో హెచ్‌ఈవో తిరుపతయ్య, పుష్పలత, నాగమణి, అమరేశ్వరి పాల్గొన్నారు.

ధారూరు: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ధారూరు మండల వైద్యాధికారి సుష్మా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర హాస్టల్లో , కేజీబీవీ పాఠశాలలోని నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు సిబ్బందికి వ్యాధుల పట్లు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శోభారాణి, స్వాతి, సురేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

150 మందికి ఉచిత వైద్య పరీక్షలు..

పూడూరు, జూలై 11: పేదలకు సేవ చేయడంలో ఎంతో సంతోషాన్ని పొందుతామని డాక్టర్ ఏఎస్ నారాయణ తెలిపారు. గురువారం పూడూరు మండలం హైదరాబాద్ బీజాపూర్ హైవే రోడ్డు పక్కనే ఉన్న శ్రీ షిర్డీ సాయి మందిరంలో డాక్టర్ నారాయణ ఆధ్వర్యంలో 150 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారిని శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకు వెళ్లారు. ఈ ఆలయానికి జిల్లా వాసులే కాకుండా ఇతర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. అనంతరం అర్చకులు మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వికారాబాద్, జూలై 11 : దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా డీఆర్డీ పీడీ శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ప్రభుత్వం గ్రూపులుగా ఏర్పాటుచేసి ఆర్థిక సాయం అందిస్తున్నదన్నారు. దివ్యాంగుల పింఛను పొందాలంటే సదరం సర్టిఫికెట్ తప్పకుండా అవసరమని సూచించారు. నిరంతరం సదరం సర్టిఫికెట్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి అర్హులైన దివ్యాంగులకు రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని వస్తురూపకంగా అందించడానికి 35 మందికి మంజూరు లెటర్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు పీఎన్ శ్రీనివాస్, క్లస్టర్ మేనేజర్ అరుణ్‌ప్రసాద్ రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ రామేశ్వర్, మెప్మా పీడీ రవికుమార్, .జీఎం ఇండస్ట్రీయల్ వినయ్ కుమార్, ఐకేపీ డీపీఎం నర్సింహులు, ఐసీడీఎస్ ఎఫ్ఆర్‌వో వెంకటేశ్, కమ్యూనిటీ మెంటర్స్ సంజీవరావు, శ్రీశైలం, యాదయ్య, లబ్ధిదారులు అలివేలు, మాధవి , సునీత, రవీందర్, మల్లేశం, భరత్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన దివ్యాంగులతో డీఆర్డీవో పీడీ శ్రీనివాస్, రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు

అధికజనాభాతో అనర్థాలే..

కులకచర్ల, జూలై 11 : మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామ పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అధిక జనాభా వలన కలిగే నష్టాల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయుడు పాండు రంగయ్య మాట్లాడుతూ అధిక జనాభాకు నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు, పేదరికం, బాల్య వివాహాలు వంటి కారణాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహమూద్, అహ్మద్ విద్యార్థులు పాల్గొన్నారు

ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

బొంరాస్‌పేట, జూలై 11 : మండలంలోని ఏర్పుమళ్ల గ్రామంలో గురువారం ఊరడమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ఉదయం 11. 30 గంటలకు మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి విగ్రహాన్ని దేవాలయంలో ప్రతిష్ఠించారు. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

పరిగి, జూలై 11 : తాగునీటి సమస్య ఎక్కడ తలెత్తినా వెంటనే పరిష్కరిస్తున్నట్లు పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పేర్కొన్నారు. గురువారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో తాగునీటి సరఫరా బోరు మోటరు పాడవడంతో నీటి సరఫరా లేక కాలనీవాసులు ఇబ్బంది పడ్డారు. ఈ విషయమై వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ కొత్త బోరు మోటరు ఏర్పాటు చేయించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మీర్ తాహెర్‌అలీ, కాలనీవాసులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బొంరాస్‌పేట, జూలై 11 : దుద్యాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం 28 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను తహసీల్దార్ దానయ్య, ఆర్ఐ రవిచారి పంపిణీ చేశారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

కొడంగల్, జూలై 11: విద్యార్థుల ఆరోగ్యంపై వార్డెన్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ సూచించారు. గురువారం పట్టణంలోని ఎస్టీ హాస్టల్‌ను సందర్శించి ఆహారాన్ని పరిశీలించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వంట సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందించారు. హాస్టల్‌లో నెలకొన్న సౌకర్యాలు, కావాల్సిన మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనంలో రోజువారి మెనూ పాటిస్తున్నారా.. నాణ్యతతో కూడిన భోజనాన్ని అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్ రాజుతో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

దోమ, జూలై 11: ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగుల ఆందోళనను కవర్ చేయడానికి వెళ్లిన జీ న్యూస్ పాత్రికేయుడు చరణ్‌పై పోలీసులు దాడి చేసి చొక్కా పట్టుకొని లాక్కెళ్లి నిర్బంధించడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని దోమ మండల బీఆర్ఎస్ యువ నాయకుడు రఫీక్ పాషా గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసులు జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని మార్చుకోవాలని, ప్రజాస్వామ్య బద్ధంగా విధులు నిర్వహించాలన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరిట కాంగ్రెస్ అరాచక పాలనకు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు.

సర్వే నం.19 భూమిని పరిశీలించిన ఆర్డీవో శ్రీనివాస్‌రావు

కొడంగల్, జులై 11: మండలంలోని అప్పాయిపల్లి గ్రామ శివారులోని సర్వే నం.19 భూమిని గురువారం ఆర్డీవో శ్రీనివాస్ రావు పరిశీలించారు. మెడికల్, వెటర్నరీ కళాశాలల నిర్మాణాలకు గాను ఈ భూమిని ప్రభుత్వం గుర్తించింది. దీంతో ఆ సర్వే నంబరు భూమిలోని రైతుల అంగీకారాన్ని పొంది, ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. ఇందుకు గాను సర్వే నం19 భూమిని ఆర్డీవో పరిశీలించి సర్వేయర్ తదితర అధికారులతో భూమి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధికి రైతులు సహకరించినందుకు గాను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE:: R.R. DISTRICT COURTS :: AT : L.B.NAGAR
O.S.No. 32 Of 2019

BETWEEN:
S. Pradeep Reddy ....Plaintiff
AND
S.Adivamma., & Others ....Defendants

NOTICE

Defendant.No.3
Smt. S.Vangate Divya Reddy, W/o. Balakrishna Reddy, D/o. S.Malla Reddy, R/o.H No.1-35, Thorrur, Brahmanapally Road, Hayath Nagar, R.R.District.

The above named Petitioner filed a Suit for Partition against the Defendants seeking to pass a decree and judgment thereby allotting a share in the Plaint Schedule Property and also to declare the Regd. Documents as null and void. In which the Hon'ble Court has directed to serve the notice on **Defendant.No.3** for the purpose of your appearance. Please take notice that the above suit stands posted to 01.08.2024 for your appearance, thus you are required to appear before the above said Hon'ble Court either in person/s or through an advocate/s on 01.08.2024 at 10-30 A.M, failing which, the matter will be decided Ex-parte.

(BY ORDER OF THE COURT)
Sd/- **(K.L.B. KUMAR),** Advocate
Flat No. G-2, H.No.11-5-8, Happy Home Castle Apart., Red Hills, Nampally, Hyd-500004. Ph: 9866301129
Counsel for the Plaintiff

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.165 of 2024

Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, BR. Mahabubnagar. **... Disputant**
And
P. Ravi Kumar and others **... Opponents**

To **NOTICE**

1) P. Ravi Kumar S/o P. Bandaiah, aged 42 years, Occ: Correspondent Panchavathi Vidyalayam, R/o H.No. 2-46, Thirumalapur (V) Kulakcherla(M), Vikarabad (D)
2) V. Narsimulu S/o V. Chukkaiah, aged 53 years, Occ: School Assistant (Emp ID: 1433439) O/o Z.P.H.S at Bandi Velkivherla(V), Kulakcherla(M), Vikarabad (D), R/o H.No. 3-21, B.C Colony Thirumalapur (V), Kulakcherla (M), Vikarabad (D)
3) M. Raju S/o M. Jangaiah,aged 36 years, Occ: Secondary Grade Teacher (Emp ID: 1470057), O/o Primary School at Bandi Velkivherla(V), Kulakcherla(M), Vikarabad (D), R/o H.No. 2-49, Thirumalapur (V), Vikarabad (D)

....**Opponents**

Claim for Recovery of Rs. **3,74,397/-** (Rupees, Three Lakhs Seventy Four Thousand Three Hundred Ninety Seven Only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.163 of 2024

Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, BR. Mahabubnagar. **... Disputant**
And
M. Anil Kumar and others **... Opponents**

NOTICE

To
1) M. Anil Kumar S/o M. Basappa, aged 53 years, Occ: Physical Education Teacher (Emp ID: 1732544), O/o Z.P.H.S at Dudyal (V), Bamraspet (M), Vikarabad (D), R/o H.No. 1-88, Hasnabad(V), Kodangal (M), Vikarabad (D)
2) J. Navya Naik S/o J. Chandya, aged 37 years, Occ: School Assistant (Emp ID: 1751344), O/o Z.P.H.S at Dudyal (V), Bamraspet (M), Vikarabad (D), R/o H.No. 1-41, Shakru thanda, Kothapply(V), Midjil (M), Mahabubnagar (D)
3) E. Shilpa Sri D/o E. Ramulu, aged 43 years, Occ: School Assistant (Emp ID: 1705596), O/o Z.P.H.S at Dudyal (V), Bamraspet (M), Vikarabad (D), R/o H.No. 4-43, S.C Colony, Chinna Gete, Kulakcherla(V&M), Ranga reddy (D)
4) M. Balasaraswathi D/o M. Kistanna, aged 50 years, Occ: Junior Assistant, O/o Z.P.H.S at Dudyal (V), Bamraspet (M), Vikarabad (D)

....**Opponents No. 1 to 4**

Claim for Recovery of Rs. **7,63,307/-** (Rupees, Seven Lakhs Sixty Three Thousand Three Hundred Seven Only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415